**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 30.09.2018.**

# <u>పదవీవిరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు ఆత్మీయ వీడ్కోలు</u>

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ సుదీర్ఘకాలం వివిధ పోలీస్‌స్టేషన్‌ల్లో, వివిధ హోదాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పారదర్శకమైన పాలన అందించి పోలీస్ శాఖకు మరియు ప్రజలకు విశిష్ట సేవలందించి ప్రస్తుతం భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ పదవీవిరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్ 1427 శ్రీ యమ్.శేషావతారం గార్కి ఆత్మీయ వీడ్కోళ్ళ అభినందన సభ ది.30.09.2018న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన అభినందన సభలో పదవీ విరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్‌కు పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపియస్ గారు పూలమాలతో సన్మానించి, సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు సన్మానించి, పెంక్షన్ బెనిఫిట్స్ అందజేయడం జరిగింది.

వీడ్కోళ్ళ అభినందన కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్, లా అండ్ ఆర్డర్-1 డిసిపి శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ బ్రహ్మారెడ్డి ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఏ.డి.సి.పి శ్రీ యల్.టి చంద్రశేఖర్ మరియు విజయవాడ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీ యమ్.సోమయ్య మరియు సంఘ సభ్యులు, పదవీవిరమణ చేసిన కుటుంబ సభ్యులు, సహచర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --